రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust https://prajatheerpudaily.com

APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 352 | హైదరాబాద్ | గురువారం 5 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## గోల్డెన్ టెంపుల్ దగ్గర సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పులు..



3

## పూరీ జగన్నాథుడి సేవలో రాష్ట్రపతి ముర్ము



3

## గూండా యాక్ట్ కఠినంగా ఉంది..





# అప్పుల లెక్క తప్పుల తడక

అబద్ధానికి అంగీలాగు వేస్తే అది రేవంత్‌రెడ్డి

తొమ్మిదిన్నరేండ్లలో 4,26,499 కోట్లు అప్పు చేస్తే

7 లక్షల కోట్లని గోబెల్స్ సిగ్గుపడేలా అబద్ధాలు

నాడు 74 శాతం అభివృద్ధి పనులకే ఖర్చు పెట్టినం

5,944 కోట్ల మిగులుతో రాష్ట్రాన్ని అప్పజెప్పినం

కేవలం 11 నెలల్లో లక్ష కోట్ల అప్పు చేసింద్రు

60 ఏండ్ల అప్పును ఏడాదిలోనే దాటిన రేవంత్

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీత

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
'రేవంత్‌రెడ్డీ.. అప్పుల లెక్కలు కాదు.. హామీల లెకలు చెప్పు! వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు! అప్పులపై అబద్ధాలాడటం కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చెయ్యి!' అని బీఆర్‌ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. తాము తొమ్మిదిన్నరేండ్లలో రూ. 4,26,499

- మిగతా 2వ పేజీలో

## పదేండ్లలో చేయలేనిది..

# పది నెలల్లోనే చేశాం

రూ.1024.90కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు

సభలోనే గ్రూప్-4 ఉద్యోగ నియామకపత్రాలు అందజేత

పెద్దపల్లి యువవికాస సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)
'నాలుగు కోట్ల ప్రజల ఉద్యమం, 1200మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఫలాలు ఓ కుటుంబంలోని నలుగురికే దక్కాయి.. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేయలేనిది.. మేము అధికారంలోకి వచ్చిన పది నెలలోనే చేసి చూపాం. పది నెలల ప్రజా ప్రభుత్వంలో భర్తీ చేసిన 55143 ఉద్యోగాలే అద్దం పడుతాయి. కాళేశ్వరం చుక్క నీరు లేకుండానే కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల కిందనే కోటీ 53లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం పండించి దేశంలోనే అగ్రగామిగా నిలిచాం. ఈ ఐదేండ్ల కాలం అధికారంలో ఇంతకు పదింతలు చేసి చూపి రాబోయే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగేందుకు వెళ్తాం. వాళ్లే సమాధానం చెబుతారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏడాది ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువవికాస సభలో

> "ఏడాది ప్రజాప్రభుత్వంలో 55143 ఉద్యోగాలిచ్చాం. కాళేశ్వరం నీళ్లు లేకుండానే 1.56కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి. ఎకరా సాగులో కేసీఆర్ కోటి ఎలా సంపాదించారు?. తుమ్మిడిహెట్టిని పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేస్తాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం. వచ్చే ఎన్నికల్లో వారి ఓట్లు మాకు బోనస్. త్వరలోనే రామగుండంలో ఎయిర్‌పోర్టు తీసుకొస్తాం"

ఆయన ప్రసంగించారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లాలో చేపట్టబోయే రూ. 1024.90 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో సీఎం శంకుస్థాపనలు చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీఈఈటి, ఏఎల్‌ఈఏపి, టాస్క్, ఎన్‌ఎస్‌ఐసి, న్యాక్,

- మిగతా 2వ పేజీలో

# భూప్రకంపనలు..



2లో

భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.3గా నమోదు

మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఒకే సమయంలో కంపించిన భూమి

భూకంప దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

బీజేపీఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక

నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్‌పవార్



(ప్రజాతీర్పు ప్రతినిధి, ముంబై,)
మహారాష్ట్రలో పది రోజుల ఉత్కంఠకు తెరపడింది. కొత్త ముఖ్యమంత్రిగా బీజేపీ నేత

- మిగతా 2వ పేజీలో



## సంభాల్ పర్యటనను అడ్డుకోవడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే

(ప్రజాతీర్పు ప్రతినిధి, సంభాల్)
హింసాకాండ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న తన కాన్వాయ్‌ను ఘజియాపూర్ సరిహద్దుల్లోనే ఉత్తరప్రదేశ్ పోలీసులు అడ్డుకోవడాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిలదీశారు. బాధిత ప్రజలను కలుసుకోకుండా అడ్డుకోవడం రాజ్యాంగం తనకు కల్పించిన హక్కును తోసిపుచ్చడమేనని అన్నారు. తన కాన్వాయ్‌ను వదిలిపెట్టి ఒంటరిగా పోలీసులతో కలిసి వెళ్లేందుకు కూడా సిద్ధపడ్డానని, అయితే తన మాటను లెక్కచేయకుండా కొద్దిరోజుల తర్వాత రావాలని అధికారులు చెప్పినట్టు తెలిపారు. "మేము సంభాల్ వెళ్లేందుకు ప్రయత్నించాం. పోలీసులు నిరాకరిస్తూ మమ్మల్ని ముందుకు వెళ్లనీయలేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా బాధితులను కలుసుకునేందుకు వెళ్లే హక్కు నాకు ఉంది. కానీ వాళ్లు నన్ను ఆపేశారు. నేను ఒంటరిగా పోలీసులతో వెళ్లేందుకు సిద్ధపడ్డా. అందుకు కూడా అధికారులు ఒప్పుకోలేదు. కొద్ది రోజుల తర్వాత వస్తే అప్పుడు అనుమతిస్తామని చెప్పారు. ఇది ఎల్‌ఓపీ, రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకం. మేము కేవలం సంభాల్ వెళ్లి అక్కడ ఏమి జరిగిందో చూడాలనుకుంటున్నాం. ప్రజలను కలుస్తాం. నాకున్న రాజ్యాంగ హక్కును కూడా తోసిపుచ్చుతున్నారు. ఇదీ మన నవీన భారతం, రాజ్యాంగానికి చరమగీతం పాడే ఇండియా, అబేంద్కర్

- మిగతా 2వ పేజీలో

# ఏపీలో కూటమి ప్రభుత్వంపై పోరుబాటకు వైసీపీ తేదీల ఖరారు

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యపై నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ వైసీపీ పోరుబాటకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వంపై నిరసన తేదీలను ఖరారు చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 11న ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని నాయకులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల బీమా పునరుద్ధరణ, రూ. 20 వేల పెట్టుబడి సాయం, డిసెంబర్ 27న పెంచిన కరెంటు ఛార్జీలపై, జనవరి 3న ఫీజు రియింబర్స్‌మెంట్ అంశంపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు.





## సంభాల్ పర్యటనను అడ్డుకోవడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగానికి చెల్లుచీటీ చెప్పే ఇండియా. మా పోరాటం కొనసాగుతుంది" అని ఘజియాబాద్ సరిహద్దుల్లో రాహుల్ మాట్లాడుతూ అన్నారు.

**రాహుల్‌కు ఆ హక్కుంది: ప్రియాంక**

కాగా, హింసాకాండ బాధితులను పరామర్శించే హక్కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు ఉందని ఆయన సోదరి, వయనాడ్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ అన్నారు. "సంభాల్‌లో రాహుల్‌ను అడ్డుకోవడం సరికాదు. బాధితులను కలుసుకునే రాజ్యాంగ హక్కు ఆయనకు ఉంది. యూపీ పోలీసులతో ఒంటరిగా వెళ్తానని కూడా ఆయన చెప్పారు. అందుకు కూడా వాళ్లు ఒప్పుకోలేదు. పోలీసుల దగ్గర సమాధానం లేదు. ఈమాత్రం విషయాన్ని కూడా చక్కదిద్దలేని పరిస్థితి ఉత్తరప్రదేశ్‌లో ఉండొచ్చు. శాంతి భద్రతల విషయంలో పట్టువిడువలు లేని ధోరణలో వారెందుకు మాట్లాడుతున్నారు?" అని ప్రియాంక ప్రశ్నించారు.

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్



(మొదటి పేజీ తరువాయి)

దేవేంద్ర ఫడ్నవీస్(54) పేరు ఖరారైంది. ఈ మేరకు బీజేపీ అధిష్ఠానం ఎట్టకేలకు నిర్ణయం తీసుకుంది. దీంతో బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఆయనను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

**ఉప ముఖ్యమంత్రులుగా షిండే, పవార్**

ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

**కార్పొరేటర్ నుంచి ముఖ్యమంత్రి వరకు..**

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తున్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ తండ్రి గంగాధర్ ఫడ్నవీస్ జనసంఘ్, బీజేపీలో చురుగ్గా పని చేశారు. 1989లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించిన ఫడ్నవీస్ 22 ఏండ్ల వయసులోనే నాగ్‌పూర్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1997లో 27 ఏండ్లకే మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయన 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎం అయ్యారు. 2019 నవంబర్ 23న రెండోసారి సీఎంగా ప్రమాణం చేసినా, సరిపడా శాసనసభ్యుల బలం లేకపోవడంతో మూడు రోజులకే రాజీనామా చేశారు. 2022 జూన్‌లో శివసేనలో షిండే తిరుగుబాటు చేసి సీఎం అయిన తర్వాత, ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు తీసుకున్నారు.

**మాతృమూర్తి పేరు జత చేసి..**

ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ముద్రించిన ఆహ్వానపత్రికల్లో ఫడ్నవీస్ పేరులో మార్పు కనిపించింది. ఇప్పటివరకు ఆయన పేరు దేవేంద్ర గంగాధర్ ఫడ్నవీస్ అని ఉండేది. ఫడ్నవీస్ తండ్రి గంగాధర్. ఎన్నికల అఫిడవిట్‌లలోనూ, గతంలో ప్రమాణస్వీకారం చేసినప్పుడు ఫడ్నవీస్ ఇదే పేరుతో చేశారు. ఈసారి మాత్రం ఆయన పేరును 'దేవేంద్ర సరిత గంగాధర్‌రావు ఫడ్నవీస్'గా ముద్రించారు. ఫడ్నవీస్ తల్లి పేరు సరిత.

**అజిత్ పవార్‌కు షిండే చురకలు**

ఎన్సీపీ నేత అజిత్ పవార్‌ను ఉద్దేశించి మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. బుధవారం గవర్నర్‌ను కలిసిన తర్వాత ఫడ్నవీస్, షిండే, పవార్ కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం పదవిపై తన నిర్ణయాన్ని సాయంత్రం కల్లా చెప్తానని షిండే పేర్కొన్నారు. షిండేకు అడ్డుపడిన అజిత్ పవార్.. తాను మాత్రం ప్రమాణస్వీకారం చేస్తానని, షిండేకు సాయంత్రం వరకు తెలిసొస్తుందని వ్యాఖ్యానించారు. దీనికి స్పందించిన షిండే.. అజిత్ పవార్‌కు ఉదయం, సాయంత్రం ప్రమాణస్వీకారం చేసిన అనుభవం ఉందంటూ చురకలంటించారు. 2019లో ఎన్సీపీలో అజిత్ పవార్ తిరుగుబాటు చేసిన సంఘటనను గుర్తుచేస్తూ షిండే ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు ఫడ్నవీస్ సీఎం, అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా తెల్లవారుజామున ప్రమాణం చేశారు.

# అప్పుల లెక్క తప్పుల తడక

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల అప్పు చేస్తే రూ.7 లక్షల కోట్లు అని గ్లోబెల్స్ కూడా సిగ్గుపడేలా రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధి పనుల మూలధన వ్యయానికే 74 శాతం నిధులు ఖర్చు చేసిందని, తద్వారా వనరులు పెరిగి ప్రజల ఆదాయం పెరిగిందని గుర్తుచేశారు. ప్రభుత్వ ఆదాయం మొత్తం అప్పులకే పోతుందని రేవంత్‌రెడ్డి చెప్పడం దారుణమని, రూ.100లో అప్పులకు, వడ్డీకి రూ.47 మాత్రమే చెల్లిస్తున్నారని స్పష్టంచేశారు. 2014లో రూ.364 కోట్ల ఆర్థిక మిగులు ఉంటే, 2023 నాటికి రూ.5,944 కోట్లతో రాష్ట్రాన్ని అప్పగించామని, దేశంలోనే టాప్-2లో ఉంచామని

గుర్తుచేశారు. అప్పుల పేరుతో ఇంకెవరైనా తప్పుడు కూతలు కూస్తే బడ్జెట్‌పై అవగాహన లేనట్టేనని స్పష్టంచేశారు. కేవలం 11 నెలల్లో సుమారు రూ.లక్ష కోట్లకు పైగా అప్పు చేసిన రేవంత్‌రెడ్డి ఆ డబ్బును ఏం చేశారని నిలదీశారు. ప్రతి నెలా రూ.6,500 కోట్లు వడ్డీల కింద చెల్లిస్తున్నామని చెప్పడం కూడా అబద్ధమేనని, కాగ్ రిపోర్ట్ ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ నాటికి కట్టింది రూ.15,152 కోట్లేనని స్పష్టంచేశారు. 'ఒక హామీని నెరవేర్చకుండా, ఒక ప్రాజెక్టు కూడా కట్టకుండా తెలంగాణ ఆదా యం ఎటుపోతున్నట్టు? ఎనుముల బ్రదర్స్ జేబుల్లోకి వెళ్తోందా? ఢిల్లీ పెద్దల ఖజానా



నిండుతున్నదా?' అని నిలదీశారు. తెలంగాణభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాదిలో రాష్ట్రం అధోగతి పాలైందని, ప్రజలు తిప్పల పాలయ్యారని మండిపడ్డారు.

**తెలంగాణ కాదు.. ఎనుముల రైజింగ్**

'రాష్ట్రానికి వెయ్యి కోట్ల పెట్టుబడులు ఇచ్చే స్థాయికి ఎనుముల బ్రదర్స్ ఎదిగారని ప్రజలు అనుకుంటున్నరు. వచ్చే ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రిచెస్ట్ బ్రదర్స్ ఎవరంటే ఎనుముల బ్రదర్స్ అని వస్తదమో.. అదానీని కూడా దాటేస్తరేమో అని ప్రజలు అనుకుంటున్నరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'కొత్త పరిశ్రమల మాట దేవుడెరుగు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నయి. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు గండిపేటలో కలిపారు. తెలంగాణ రైజింగ్ అని కొత్త నాటకానికి తెర లేపారు. తెలంగాణ రైజింగ్ కాదు.. ఎనుముల బ్రదర్స్ రైజింగ్. తెలంగాణ ఫాలింగ్.. ఫైలింగ్!. మీడియా మేనేజ్‌మెంట్ తప్ప 11 నెలల్లో సీఎం చేసిందేమిటో చెప్పాలి' అని విమర్శించారు.

**సోషల్ మీడియా సైనికులకు ధన్యవాదాలు**

'తెలంగాణ అంటే కేసీఆర్ అంటూ అదే శ్రీరామరక్ష అని దేశంతో పాటు వివిధ దేశాల నుంచి పనిచేస్తున్న సోషల్ మీడియా సైనికులకు ధన్యవాదాలు. ఏడాది నుంచి ప్రభుత్వ అరాచకాలు, అక్రమాలు, సాంలపై ప్రజల తరపున పోరాడిన పార్టీ లీడర్లు, శ్రేణులు అందరికీ అభినందనలు.

**దేవుళ్ల ఒట్లు.. హామీలకు తూట్లు**

'నీ ఏలుబడిలో రాష్ట్రానికి రాబడి తెచ్చే తెలివిలేదు. సంపద పెంచే సోయిలేదు. పాజిటివ్ పని చేసిన ముఖం లేదు. తెల్లారి లేస్తే కాకికూతలు.. కేసీఆర్ మీద తిట్లు! దేవుళ్ల మీద ఒట్లు.. ఇచ్చిన హామీలకు తూట్లు! రాష్ట్ర ప్రతిష్ట పెంచాల్సింది పోయి.. దివ్యంగా ఉన్న రాష్ట్రం దివాలా తీసిందని ఆరోపణలు చేసిన దివాలాకోరు సీఎంవి నువ్వు!' అంటూ నిప్పులు చెరిగారు. ఏడాది నుంచి కారుకూతలతో కుప్పిగంతులతో రేవంత్ టైం పాస్ చేసిండు. నీ శ్వేతపత్రానికి బీఆర్ఎస్ శ్వేతపత్రంతో సమాధానమిచ్చింది.

# పది నెలల్లోనే చేశాం

(మొదటి పేజీ తరువాయి)

టామ్ కామ్, యువజన క్రీడా శాఖ, సింగరేణి సంస్థ స్టాళ్లను పరిశీలించారు. సీఎం కప్ ఆవిష్కరించారు. గ్రూప్-4, సింగరేణి సంస్థ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ.. 'పదేండ్లు అధికారంలో ఉండి వెలగబెట్టింది ఏమీ లేకపోగా.. మేము అధికారంలోకి వచ్చి పది నెలలు కాకముందే దిగిపోవాలి' అంటూ తమపై రాళ్లు విసురుతున్నారని బీఆర్ఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాము రోజుకు 18గంటలు పని చేస్తుంటే కొంత మంది భవిష్యత్‌లో తమకు చీకటే ఉంటుందని భావించి కడుపు మంటతో రోడ్ల మీదకు వస్తున్నారని అన్నారు. ఒకసారి బీఆర్ఎస్ పదేండ్ల పాలనను, ప్రజాప్రభుత్వ పది నెలల పాలనను పోల్చి చూసుకోవాలని హితవు పలికారు. విషప్రచారాన్ని తమ శ్రేణులు తిప్పి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. 'ధాన్యం కొనేందుకు సర్కారు ఏమైనా బ్రోకరా? వరి వేస్తే ఉరే' అని మాట్లాడిన కేసీఆర్ గజ్వేల్‌లోని తన పొలంలో ఎకరాకు రూ.కోటి సంపాదించా? అని చెప్పారని గుర్తు చేశారు. ఏడాది సాగులోనే రూ.కోటి ఎలా సంపాదించారో తెలంగాణ రైతాంగానికి ఎందుకు చెప్పలేదన్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి విలువైన సూచనలు ఇవ్వాలన్నారు. ఇవ్వాళ వరి వేసుకున్న రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చుంటే, తమ ప్రభుత్వంలాగా క్వింటాకు రూ.500బోనస్ ఇచ్చుంటే పదేండ్లలోనే తెలంగాణ సస్యశ్యామలం అయ్యేదని, బీఆర్ఎస్ ప్రభుత్వమే కొనసాగేదని అన్నారు. వాళ్లు రైతాంగాన్ని నిండా ముంచారు కాబట్టే ప్రజలు తమకు అధికారం అప్పగించారన్నారు. పదేండ్లలో స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ నిర్వీర్యం చేశారని, ఆడబిడ్డ సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజాప్రభుత్వం ఆ సంఘాలన్నింటినీ పునరుద్ధరించిందని తెలిపారు. రాష్ట్రంలోని 67లక్షల స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చి రాబోయే నాలుగేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పారు. ఇప్పుడున్న ఐకేపీ కేంద్రాలే కాదు.. సోలార్ ఉత్పత్తి నుంచి ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇచ్చేవరకూ వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. మొన్నటి ఎన్నికల్లో మాకు వచ్చిన మొత్తం ఓట్లే 92 లక్షలని, వచ్చే ఎన్నికల్లో ఈ కోటి మంది ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే వచ్చే ఓట్లు బోనస్‌గా మిగులుతాయన్నారు.

**కాంగ్రెస్ ప్రాజెక్టుల కిందనే వరి దిగుబడి**

నెహ్రూ నుంచి మొదలుకుని డాక్టర్ వైఎస్ఆర్ వరకు కాంగ్రెస్ పాలనలో కట్టిన ప్రాజెక్టులే ఇన్నేండ్లయినా బలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ పదేండ్లలో కట్టిన ప్రాజెక్టులు కూలుతున్నాయని సీఎం అన్నారు. 'కాళేశ్వరం కట్టినం, కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చాం' అని చెప్పి రూ.లక్ష కోట్లు మింగారని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులు కూలిపోయే పరిస్థితులు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీళ్లు లేకపోయినా కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశంలోనే రికార్డు సృష్టించామని అన్నారు. ఈ పంటంతా కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల కిందనే పండిందని వివరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ తలపెట్టిన ఆదిలాబాద్‌లోని తుమ్మిడిహెట్టిని పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు.

**విద్యారంగాన్నీ దెబ్బతీసిన కేసీఆర్**

పదేండ్లలో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యారంగం వరకూ కేసీఆర్ సర్కారు దెబ్బతీసిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా, బదిలీలు కల్పించకుండా యూనివర్సిటీలకు వీసీలు లేకుండా చేసి, ప్రొఫెసర్లనూ నియమించకుండా పేద విద్యార్థికి ఉన్నత విద్యను దూరం చేశారన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే యూనివర్సిటీలకు వీసీలను నియమించి, కింది పోస్టులన్నీ భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 12వేల ఉపాధ్యాయులను భర్తీ చేసి 31వేల మందికి బదిలీలు కల్పించి పాఠశాల విద్యనూ బలోపేతం చేశామన్నారు. పదేండ్లుగా డైట్ చార్జీలు పెంచకుండా కేసీఆర్ వేధిస్తే.. తమ ప్రభుత్వంలో డైట్ చార్జీలు పెంచడంతోపాటు కాస్మోటిక్ చార్జీలు సైతం 40శాతం పెంచామని గుర్తు చేశారు.

మేమిచ్చిన ఉద్యోగాలు మోడీ ఇవ్వలే..

పది నెలల కాలంలోనే 50వేల ఉద్యోగాలకుపైగా తమ ప్రభుత్వం కల్పించిందని, ఈ సభావేదిక నుంచే ఈ రోజు గ్రూప్-4 కింద 8085 ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. 14 ఏండ్లు గుజరాత్‌కు సీఎంగా ఉన్న మోడీ ఒక్క ఏడాది అయినా ఇన్ని ఉద్యోగాలు కల్పించారా? అని ప్రశ్నించారు.

## ఈనెల 14 న జాతీయ లోక్ అదాలత్: న్యాయమూర్తి వెంకటేష్



జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి వెంకటేష్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సామావేశంలో అయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన 1374 కేసులు గుర్తించినట్లు, వాటిలోని 1095 కేసులలో కక్షిదారులకు నోటీసులు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. నోటీసులు అందుకున్న వారు ఆ రోజు లోక్ అదాలత్ లకు హాజరై వారిపై కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. లోక్ అదా లతులలో కేసుల రాజీ ద్వారా సత్వర పరిష్కారంతోపాటు సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలతులు ఇచ్చే తీర్పులకు అప్పీల్ ఉండదని ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలతో రాజీచేదగిన క్రిమినల్,సివిల్, ఫ్యామిలీ, బ్యాంక్,మోటార్ ప్రమాద కేసులతోపాటు, చెక్ బౌన్స్,డ్రంక్ అండ్ డ్రైవ్,ట్రాఫిక్ చలాన్ లతో పాటు ఇతర కేసులను కూడా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలత్ లను అందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# భూప్రకంపనలు..

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్నిచోట్ల భూమి కంపించినప్పటి దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ దాదాపు ఒకే సమయంలో భూమి కంపించింది. ఉదయం 7.27 నిమిషాలకు దాదాపు 3 నుంచి 5 సెకన్లపాటు భూమి కంపించింది. ఇండ్లల్లోని సామగ్రి కింద పడింది. ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొన్ని సెకన్లపాటే ఉండటంతో దాని తీవ్రత ఎవరికీ అర్థం కాలేదు. ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. అక్కడి నుంచి 225 కిలోమీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొన్ని సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాంనగర్, హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి, గొల్లపల్లి, నర్సింగాపూర్, చెన్నూర్, లక్షెట్టిపేట, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్, ఉట్నూర్, బేల మండలం సాంగిడి, నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి, కాగజ్‌నగర్‌లోని భట్టుపల్లి, కాపువాడ ప్రాంతాల్లో 2 నుంచి 3సెకన్ల పాటు భూమి కంపించినట్టు స్థానికులు చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో భూమి కంపించినప్పుడు పాత ఇండ్లకు పగుళ్లు వచ్చాయి. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ.. తాను పడుకున్న మంచం ఒక్కసారిగా కుదుపుకు గురైనట్టు చెప్పారు. ఇదే సమయంలో వంట సామాన్లు కింద పడ్డాయని తెలిపారు. ఇంటి గోడలు పగుళ్లు వచ్చాయని చెప్పారు. ముదిగొండ, గోకినేపల్లి, మాదాపురం తదితర గ్రామాల్లో కొన్ని సెకండ్లపాటు భూమి కంపించింది. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ ఇల్లు భూకంపానికి దెబ్బతిన్నదనీ, పరిహారం ఇప్పించాలని తహసీల్దార్ వనజకు వినతిపత్రం ఇచ్చారు. ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయనీ,



సామాన్లు కిందపడి నష్టం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో భూమి కంపించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. చంద్రుగొండ, బూర్గంపాడు, పికపాక, కొత్తగూడెం మండలాల్లో నాలుగు సెకండ్ల పాటు భూమి కంపించింది. సిద్ధిపేట పట్టణం, కోటిలింగాల దేవాలయ ప్రాంతం, శ్రీనగర్ కాలనీల్లో, బీజేఆర్ చౌరస్తా ప్రాంతంలో ఉదయం కొన్ని సెకండ్ల పాటు భూకంపం వచ్చినట్టు స్థానికులు తెలిపారు. నంగునూరు, కోహెడ మండలాల్లో భూమి కంపించింది. హైదరాబాద్‌లోనూ భూకంపం సంభవించింది. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, మధురానగర్, సరూర్‌నగర్, లాలాపేట్ సూరారం, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, యూసఫ్‌గూడా, బి.యన్.రెడ్డినగర్, ఉప్పల్, మేడ్చల్, ఖైరతాబాద్, బండ్లగూడలో భూమి కంపించింది.

# గోల్డెన్ టెంపుల్ దగ్గర సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పులు..

పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పుల దాడి జరిగింది. అయితే ఈ దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. స్వర్ణ దేవాలయం ప్రవేశ ద్వారం వద్ద శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై ఓ వ్యక్తి అకస్మాత్తుగా కాల్పులు జరిపాడు. అయితే అక్కడున్న వ్యక్తులు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. ఈ ఘటన జరిగినప్పుడు అక్కడ చాలా మంది ఉన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తి పేరు నారాయణ్ సింగ్ చౌదా. అతను దాల్ ఖల్సా పనివాడు అని చెబుతున్నారు.

**దాడికి కారణమిదేనా..**

సుఖ్‌బీర్‌పై దాడి చేసేందుకు నిందితుడు తన ప్యాంట్‌లోని పిస్టల్‌ను బయటకు తీయడానికి ప్రయత్నించినప్పుడు, ఒక వ్యక్తి గమనించి అతనిపై దాడి చేసి పట్టుకున్నాడు. నిందితుడు ఖలిస్తాన్ మద్దతుదారుగా అనుమానిస్తున్నారు. ఆత్మత్యాగం కేసుల విషయంలో ఆ వ్యక్తి సుఖ్‌బీర్ బాదల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే సిక్కు మత పెద్దలు 'టంకా' (మతపరమైన శిక్ష) ప్రకటించిన ఒక రోజు తర్వాత, అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ బాదల్ నిన్న గోల్డెన్ టెంపుల్ వెలుపల 'సేవదార్'గా చేశారు. ఆయన ఈరోజు రెండో రోజు కూడా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో నిన్న బాదల్ తన శిక్ష అనుభవిస్తున్నప్పుడు వీల్ చైర్‌లో స్వర్ణ దేవాలయం ప్రవేశ ద్వారం వద్ద నిలబడి, ఒక చేతిలో ఈటె పట్టుకుని, నీలిరంగు 'సేవదార్' యూనిఫాం ధరించారు. కాలుకు ఫ్రాక్చర్ కావడంతో వీల్ చైర్ ఉపయోగిస్తున్నారు.



**టెంపుల్ కాంప్లెక్స్‌లో కలకలం**

నిందితుడిని ఆపగలిగే సమయానికి, కాల్పులు జరిగాయి. కానీ అదృష్టవశాత్తూ అది మిస్ ఫైర్ అయ్యింది. ఎవరికీ గాయాలు కాలేదు. ఈ క్రమంలో ఘటనా స్థలంలో ఉన్న వ్యక్తులు నిందితుడిని అదుపు చేసి పోలీసులకు అప్పగించారు. దర్బార్ సాహిబ్ ముందు దాడి చేసిన వ్యక్తి కాల్పులు జరపడంతో గోల్డెన్ టెంపుల్ కాంప్లెక్స్‌లో కలకలం రేగింది. ప్రస్తుతం సుఖ్‌బీర్ సింగ్ బాదల్ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు నిందితుడికి ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సాతో సంబంధం ఉందని అంటున్నారు. చండీగఢ్ జైల్ బ్రేక్ ఘటనలో కూడా నిందితుడిగా ఉన్నారని చెబుతున్నారు. జైలు జీవితంలో 2 సంవత్సరాల శిక్షను అనుభవించాడని, ఆయుధాల స్మగ్లింగ్‌లో కూడా నిందితుడి పేరు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి పిస్టల్ కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి పేరు నారాయణ్ సింగ్ అని, అతను ఛాందసవాద భావజాలానికి చెందినవాడని అంటున్నారు.



## ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి.. గవర్నర్‌కు మహాయుతి నేతల వినతి

మహారాష్ట్రలో ఎట్టకేలకు కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడి 11 రోజులైనా సీఎం ఎంపికపై పీటముడి వీడకపోవడంతో సస్పెన్స్ కొనసాగింది. చివరకు సీఎం ఎంపికపై మహాయుతి కూటమిలోని మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బుధవారం ఉదయం బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై దేవేంద్ర ఫడ్నవీస్‌ను తమ నాయకుడిగా ఎన్నుకుంది మధ్యాహ్నం దేవేంద్ర ఫడ్నవీస్.. కూటమిలోని శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్‌లతో కలిసి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి తమను ప్రభుత్వ ఏర్పాటు ఆహ్వానించాలని కోరారు. తమకు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలం ఉన్నదని చెప్పారు. కాగా దేవేంద్ర ఫడ్నవీస్ రేపు (నవంబర్ 4న) సాయంత్రం దక్షిణ ముంబైలోని అజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతోపాటు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఇద్దరూ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, వివిధ బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు హాజరుకానున్నారు.



## పూరీ జగన్నాథుడి సేవలో రాష్ట్రపతి ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పూరీలోని ప్రఖ్యాత జగన్నాథ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఒడిశా సీఎం మోహన్ చరణ్ తో కలిసి ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో రాష్ట్రపతి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ముర్మును శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## నన్ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : దేవేంద్ర ఫడ్నవీస్

తనను మహారాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ ఎమ్మెల్యేలు అందరికీ ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కృతజ్ఞతలు తెలిపారు. 'నన్ను ఏకగ్రీవంగా శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. కేంద్ర పరిశీలకులు విజయ్‌రూపానీ, నిర్మలా సీతారామన్‌లకు కూడా కృతజ్ఞతలు' అని ఫడ్నవీస్ చెప్పారు. ఈసారి మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు చారిత్రాత్మక ఎన్నికలని, ఈ ఎన్నికల ద్వారా 'ఏక్ హై తో సేఫ్ హై' అదేవిధంగా 'మోదీ హై తో మమ్కిన్ హై' అనే విషయం రుజువైందని ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. దేశంలో తమ విజయాల పరంపర పునఃప్రారంభమైందని ఆయన చెప్పారు. ఇంతకుముందు హర్యానాలో, ఇప్పుడు మహారాష్ట్రలో బీజేపీ ఘన విజయాలు సాధించిందని అన్నారు. మహారాష్ట్ర ఓటర్లు బీజేపీకి కనీవినీ ఎరుగని విజయాన్ని అందించారని, వారందరికీ తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని ఫడ్నవీస్ తెలిపారు. మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌లకు కూడా ఫడ్నవీస్ కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఫడ్నవీస్ రేపు మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది.

## పీఎస్ఎల్వీ-సీ59 ప్రయోగం వాయిదా



శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి చేపట్టాల్సిన పీఎస ఎల్వీ-సీ59 ప్రయోగం వాయిదా పడింది. కౌంట్‌డౌన్ ప్రక్రియ 25.30 గంటల పాటు కొనసాగిన తర్వాత బుధవారం సాయంత్రం 4.08 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59ను నింగిలోకి పంపాల్సి ఉంది. అయితే, ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా వాయిదా పడింది. గురువారం సాయంత్రం 4.12 గంటలకు రీషెడ్యూల్ చేసినట్లు ఇస్రో ప్రకటించింది. యురోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ59.. కక్ష్యలోకి తీసుకెళ్లనుంది.

## అధికారం పంపకంపై డీకేతో ఎలాంటి ఒప్పందం లేదు



కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు తనకు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు మధ్య అధికారం పంచుకోవడంపై ఎలాంటి ఒప్పందం జరగలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. 'ముఖ్యమంత్రి ఏది చెబితే అదే ఫైనల్' అంటూ శివకుమార్ చేసిన ప్రకటనపై ఆయన స్పందిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఆయన మాట్లాడుతూ అది ఇప్పుడు లేదని చెప్పారు. అధిష్ఠానం ఆదేశాల మేరకే తాను నిర్ణయం తీసుకుంటానని అన్నారు. కాగా, గురువారం హసన్‌లో కాంగ్రెస్ పార్టీ, స్వాభిమనిగల ఒక్కుట (అణగారిన వర్గాల సమాఖ్య సంస్థలు) సంయుక్తంగా సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ముడా కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న సిద్ధరామయ్యకు సంఘీభావంగా అణగారిన వర్గాల సమాఖ్య సంస్థలు ఈ సదస్సు నిర్వహించాలని భావించినా, దాని నిర్వహణలో కాంగ్రెస్ భాగస్వామి అయ్యి సంయుక్తంగా నిర్వహిస్తుండటంతో సిద్ధూ బల ప్రదర్శనకు గండిపడిందని భావిస్తున్నారు.

## 'ఈసీ నియామక చట్టం'పై విచారణ తప్పుకున్న సీజేఐ

ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామానికి సంబంధించిన నూతన చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా మంగళవారం తప్పుకున్నారు. ఈ నూతన చట్టం ప్రకారం ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన సెలక్షన్ కమిటీ సిఫారసు మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలి. ఈ నిబంధనను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) మరికొంత మంది సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. సెలక్షన్ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండటాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తే విచారించడం సబబుకాదనే అభిప్రాయంతో సంజీవ్ ఖన్నా ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి 6 నుంచి ఈ పిటిషన్ విచారణ ప్రారంభం కానుంది.



## ఉద్యోగం కోసం యుద్ధాన్ని లెక్కచేయక!

ఏడాదికాలంగా యుద్ధంలో కూరుకుపోయిన ఇజ్రాయెల్‌కు వెళ్లేందుకు ప్రపంచ దేశాల ప్రజలు ధైర్యం చేయడం లేదు. అయితే, మన దేశంలోని ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువకులు మాత్రం సంక్షోభంలో ఉన్న దేశాన్ని వెతుక్కుంటూ వెళ్తున్నారు. ఇజ్రాయెల్‌లో వివిధ రంగాల కార్మికులకు తీవ్ర కొరత ఉంది. పాలస్తీనా నుంచి వచ్చే కార్మికులపై ఆంక్షలతో కొరత మరింత పెరిగింది. దీంతో ఆ దేశ పాపులేషన్, ఇమిగ్రేషన్ అండ్ బార్డర్ అథారిటీ(పీఐబీఏ), భారత నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డీసీ) కలిసి యూపీలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాయి. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగిన నియామక కార్యక్రమానికి వందలాదిగా యువకులు హాజరయ్యారు. వీరంతా ఐటీఐ, డిగ్రీ, పీజీ వంటి కోర్సులు చదివిన వారే. యూపీలో నిరుద్యోగం తీవ్రంగా ఉండటం, ఏదైనా పని దొరికినా చాలీచాలని వేతనం కారణంగానే ఇజ్రాయెల్ వెళ్లాలని అనుకుంటున్నట్టు యువకులు చెప్తున్నారు. ఇక్కడ రోజుకు రూ.500 దొరకడం కూడా కష్టమేనని, ఇజ్రాయెల్‌లో నెలకు రూ.1.37 లక్షల నుంచి రూ.1.92 లక్షల వరకు వేతనం వస్తున్నదని, అందుకే యుద్ధం జరుగుతుందని తెలిసినా వెళ్తున్నామని అంటున్నారు.



# గూండా యాక్ట్ కఠినంగా ఉంది..

### సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!

గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరపున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.





## సీఎం రేవంత్ రెడ్డి యువశక్తి యువ వికాస్ బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ఎండపల్లి, డిసెంబర్04(ప్రజా తీర్పు ప్రతినిధి )**

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన యువశక్తి యువ వికాస్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నందున ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో ధర్మపురి నియోజకవర్గంలో నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎండపల్లి మండలం రాజారాం పల్లి లో సమూహంగా కలిశారు. వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి బహిరంగ బహిరంగ సభకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ, మద్దుల గోపాల్ రెడ్డి, డి. రాజిరెడ్డి, పొనుగోటి రామ్మోహన్ రావు,ఎండి. అభి, సోమిశెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాజుల విజయ్, రంగు తిరుపతి గౌడ్, బందెల ఉదయ్, వడ్కాపురం రవి, సింగతి వెంకటస్వామి, ముచ్చర్ల కొమురయ్య యాదవ్, మన్నె జితేందర్, గంధ్ర శ్రీకాంత్ రావు, దేవి రవీందర్, తోడేటి బాల్ లింగం, న్యాతరి మల్లేశం, మంతెన నర్సయ్య లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కోహెడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ డిసెంబర్ 4 )**

ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని రోటరీ క్లబ్ చైర్మన్ గౌరిట్ల వెంకట కిషన్ కోరారు. ఇష్టంగా చదువుకొని విద్యలో రాణించాలని అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ సహకారంతో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దేవేందర్ రావు బుధవారం ఐదు మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు మాట్లాడుతూ గతంలో రోటరీ క్లబ్ సహకారంతో ఈ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజే యడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరింత సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి పైకి రావడం ద్వారా తాము అభివృద్ధి చెంది కుటుంబానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు.కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ పేర్యాల దేవేం దర్ రావు, రోటరీ క్లబ్ పాస్ట్ గవర్నర్ బికె ఆనంద్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గోరిట్యాల వెంకటాకిషన్ క్లబ్ జనరల్ సెక్రటరీ పవన్ కృష్ణ పాక ప్రధానోపా ధ్యాయులు మహమ్మద్ మహమ్మద్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ముంజ మంజుల గ్రామ ప్రముఖులు నాగరాజు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కొమురవెల్లి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా చిగిరి కొమురయ్య

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ డిసెంబర్ 4 )**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం లోని ప్రసిద్ధి చెందిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, కురుమ సంఘం నాయకులు చిగిరి కొమురయ్య నియామకం అయ్యారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మండల గ్రామ కాంగ్రెస్ నాయకులకు కొమురయ్య కృతజ్ఞ తలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను భక్తిశ్రద్ధలు, అంకిత భావంతో పనిచేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కొమురయ్య తెలిపారు.

## ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ జట్టుకు ఎంపిక

**ఎండపల్లి, డిసెంబర్ 04 (ప్రజాతీర్పు ప్రతినిధి )**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన తనుగుల జగతి కుమారుడు తనుగుల గణేష్ ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. గణేష్ ది మధ్య తరగతి కుటుంబం కావడంతో బాల్యం నుండి పట్టుదలతో విద్యాభ్యాసంలో, వాలీబాల్ క్రీడల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఎన్నో పథకాలు, ప్రశంసా పత్రాలు పొంది 2018 సంవత్సరంలో పోలీస్ బెటాలియన్ 8 వ విభాగం లో ఉద్యోగం సాధించాడు.బెటాలియన్ విభాగంలో వాలీబాల్ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ జట్టుకు ఎంపిక అయ్యాడని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి లో రాజస్థాన్ లో జరిగే వాలీబాల్ పోటీల లో పోలీస్ విభాగం భారత జట్టు తరపున పాల్గొంటున్నట్టు సమాచారం. పోలీస్ వాలీబాల్ భారత జట్టు తరపున ఎండపల్లి మండల కేంద్ర వాస్తవ్యుడు ఎంపిక కావడం పట్ల, ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

# బంగ్లాదేశ్ హిందువుల కోసం కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక

### కరీంనగర్ లో భారీ ర్యాలీ
### కలెక్టరేట్ ఎదుట నిరసన
### బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారు
### బంగ్లా హిందువులకు రక్షణ కల్పించాలి
### పీఠాధిపతులు, హిందూ ఐక్య వేదిక నేతలు



**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 4 )**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన హిందూ జన సమూహంతో స్థానిక గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హెూమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇది తీవ్ర ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు. దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసర మన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డాక్టర్ రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.




## స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయాలి

### జి ఓ 317 ఉపసంఘంతో ఒరిగింది ఏమీలేదు
### ఉపాధ్యాయుల ప్రమేయం లేని ప్రత్యేక కమిటీల ద్వారానే మధ్యాహ్న భోజన పర్యవేక్షణ జరగాలి
### ఎస్ టి యు - రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి

**ప్రజాతీర్పు , 4 డిసెంబర్ 2024**

**( రమేష్ వంగల - బ్యూరో ఇంచార్జి జగిత్యాల )**

స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయకుండా కేవలం స్పౌజ్ , మ్యూచువల్ , మెడికల్ గ్రౌండ్స్ ఇచ్చినంత మాత్రాన 317 జీవో బాధితులకు న్యాయం చేసినట్లు ఎంత మాత్రం కాదని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి అన్నారు. బుధవారం లిస్థానిక ఎస్టియు భవన్ లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగిందిలి ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్వత రెడ్డి మాట్లాడుతూ 317 జి.ఓ. బాధితుల సమస్య పరిష్కారా నికి మంత్రివర్గ ఉప సంఘంతో ఒరిగింది ఏమీ లేదని కాలయాపన మాత్రమే జరిగిందన్నారు. ఎన్నికల మేని ఫెస్టో హామీ మేరకు బేషరతుగా స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటాయించి న్యాయం చేయాలన్నారు. గెలవగానే స్థానికత ఆధారంగానే ఉద్యోగ ఉపాధ్యాయు లను సర్దుబాటు చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తక్షణమే అమలు చేయడం ద్వారా 2000 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందని ప్రభుత్వానికి సూచించారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయుల ప్రమేయం లోని ప్రత్యేక కమిటీల ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించాలన్నారు. 5 వేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసిబి.ఈ.డి, డి.ఈ.డి ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ఎస్జీటీ ఉపాధ్యాయు లకు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ , రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రవి , రాష్ట్ర కార్యదర్శి సిర్ణంచ రవీందర్ , రాజోజి భూమయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు మేకల ప్రవీణ్ , శివ రామకృష్ణ, అఖిల్, రవూఫ్, తిరుపతి చారి, రాజేష్, ప్రభాకర్, రమేష్, వెంకటేష్, గంగాధర్ వివిధ మం డల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై వీరభద్రుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 4( ప్రజా తీర్పు విలేఖరి )**

ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనే విషయంలో ప్రజలు ఆనందంగా ఉంటున్నారని బుధవారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్త కొండల్లోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల సారం ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో పూజార్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు





## కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ

### చైర్ పర్సన్ గా బోయిని నిర్మలా జయరాజ్ వైస్ చైర్మన్ గా భీమ్ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకారం

**( ప్రజా తీర్పు ప్రతినిధి కోహెడ డిసెంబర్ 4 )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ బుధవారం బాధ్యతలు స్వీకరించింది. స్థానిక మార్కెట్ కార్యాలయంలో నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ గా వరికోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు బోయిని నిర్మల జయరాజు, వైస్ చైర్మన్ గా మండల కిసాన్ సెల్ అధ్యకుడు భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, సభ్యులు గా మహ్మద్ అంకూస్, పులి రాజు, చామంతుల శ్రీధర్,గాదాసు రాజేందర్,దూలం శ్రీనివాస్ గౌడ్, సుంకరి సారయ్య, బిజుగు యాదగిరి, చింతలపల్లి జనార్దన్ రెడ్డి, మౌట%శీ% విజయ, చేపూరి శ్రీశైలంలు పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద ధర్మయ్య మాట్లాడుతూ మార్కెట్ కార్యాలయం హుస్నాబాద్ నుండి కోహెడ కు రావడంలో తను కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మండల రైతులకు ఎప్పటి కప్పుడు సమాచారం అందించి మార్కెట్ కు మంచి పేరు తేవాలని సూచించారు. హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి,మార్కెట్ కార్యాలయ ఇన్చార్జి పరమేశ్, మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ,నాయకులు బీనవేని రాకేష్, ఆవుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెూరాహెూరీ పోరులో చల్లూరి రాహుల్‌ను వరించిన అధ్యక్ష పదవి!

## హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తాం

## 150 గ్రామాలలో త్వరలోనే గ్రామ కమిటీలను ఎంపిక చేస్తాం

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని వీణవంక జమ్మికుంట హుజురాబాద్ ఇల్లంతకుంట కమలాపూర్ తదితర ఐదు మండలాల పరిధిలో సుమారు 150 వరకు గ్రామపంచాయతీలు ఉన్నాయని... ఈ అన్ని గ్రామాలలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియమించడానికి కసరత్తు చేస్తున్నామని... నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్... తమ నాయకుడైన ప్రణవ్ బాబు సూచనలు.. సలహాలు తీసుకున్న తర్వాత ఈ కార్యాచరణను ప్రారంభిస్తామని హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చల్లూరి రాహుల్ ప్రకటించారు.

**బ్యాలెట్ పోరులో భారీ మెజారిటీతో రాహుల్ విజయం**

హుజురాబాద్ మండలం పరిధిలోని కనుకులగిద్దె గ్రామానికి చెందిన నిరుపేద దళిత యువకుడు... నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో గెలుపొందడం కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా సర్వత్ర సంచలనమైంది. దసరా పండుగ అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ఎన్నికలను జరిపించాలని ఎ.ఐ.సి.సి నిర్ణయించి దాదాపు రెండు నెలల పాటు ఈ ప్రక్రియను కొనసాగించింది. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట వీణవంక హుజురాబాద్ ఇల్లంతకుంట కమలాపూర్ తదితర ఐదు మండలాల నుండి రాహుల్ తో సహా 28 మంది యువకులు హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం తీవ్ర స్థాయిలో పోటీపడ్డారు. 18 నుండి 35 వయస్సు గల యువతీ యువకులు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంటుంది. ఈ ఎన్నిక కూడా దాదాపు రెండు నెలల పాటు ఏ రోజైనా ఆన్ లైన్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును తమ పార్టీ కల్పించినట్లు టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్రస్థాయి ఇంచార్జి తిప్పారపు సంపత్ బుధవారం రాత్రి మీడియాకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసి దాదాపు నెలన్నర రోజులు గడిచిందని... స్క్రూట్ ని తదితర ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఈరోజు అనగా డిసెంబర్ 4వ తేదీ బుధవారం సాయంత్రం ఆరు ప్రాంతంలో ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయ పార్టీ ఎన్నికల విభాగం ప్రత్యేక వెబ్ సైట్ ద్వారా తెలంగాణలోని మొత్తం 119 నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన వారి పేర్లను అధికారికంగా ప్రకటించినట్లు తిప్పారపు సంపత్ హుజురాబాద్ విలేకరులకు తెలిపారు. ఈ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి మొత్తం 28 మంది యువకులు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్ష పదవి కోసం పోటీ పడగా... మండల పరిధిలోని కనుకుల గిద్దె గ్రామానికి చెందిన చల్లూరి రాహుల్ సుమారు 3228 ఓట్ల భారీ మెజారిటీతో ప్రత్యర్థులపై విజయం సాధించినట్లు సంపత్ వెల్లడించారు. రాహుల్ కు ఇంత భారీగా ఓట్లు పోల్ అవుతాయని పార్టీ నాయకులు ఎవరూ కూడా ఊహించలేదని చెప్పారు. ఈ పదవికి ఎంపికైన రాహుల్ మూడు సంవత్సరాల పాటు ఇదే పదవిలో కొనసాగుతారని సంపత్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా గత మూడు సంవత్సరాలుగా హుజూరాబాద్ నియోజికవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మొన్నటి వరకు రాహుల్ సమర్ధవంతంగా పని చెయ్యడం జరిగిందని... ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికలలోనే మూడేళ్ళ క్రితం రాహుల్ విజయం సాధించిన విషయాన్నీ తిప్పారపు సంపత్ ఈ సందర్భంగా గుర్తు చేసారు.

**ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కష్టపడి పని చేస్తా త్వరలోనే గ్రామ కమిటీలను ఎన్నుకునే ప్రక్రియకు శ్రీకారం చుడతాం**

హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా తాను ఘనవిజయం సాధించడానికి సహకరించిన నియోజకవర్గ పార్టీ ఇంచార్జి... తమ అందరికీ మార్గదర్శకుడైన ప్రణవ్ బాబుకు... ఎస్.సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ అయినటువంటి తిప్పారపు సంపత్... సహచర మిత్రులు... పార్టీ సీనియర్ నాయకులు తదితరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని రాహుల్ ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలో గల సుమారు 150 గ్రామాలలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియమించడానికి త్వరలోనే చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచడానికి శాయ శక్తుల కృషి చేయడం ద్వారా ప్రణవ బాబు నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని... వచ్చే ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ఇప్పటినుండే పునాదులు వేస్తామని చల్లూరి రాహుల్ ప్రకటించారు.



## పోటీ పరీక్షల ఆశావాహులకు వివిఎన్ఆర్ చేయూత

### టెట్ పరీక్షకు ఉచిత శిక్షణ

### టిఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజతీర్పుబ్యూరో కరీంనగర్ డిసెంబర్4 )**

వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈరోజు నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని, పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. వారి అభ్యర్తన మేరకు ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం,టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రాచమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు




## తోటి వారికి సహాయం చేయడమే మాగంటి సూర్యంకి ఇచ్చే నిజమైన నివాళి.....

### దుప్పట్లు పంపిణీ చేసిన మాగంటి కుటుంబ సభ్యులు......!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 04**

ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకిచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులకు దివ్యాంగులకు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానంతో పాటు వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య తో పాటు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాలలకు దగ్గరలో ఉన్న బెల్ట్ షాపులు తొలగించాలి

### అశ్వారావుపేట నియోజకవర్గ ఆదివాసీ నాయకులు తంబల్ల రవి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 04**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేట నియోజకవర్గం ఆదివాసి నాయకులు తంబల్ల రవి మాట్లాడుతూ పిల్లలు చదువుకునే ప్రతి పాఠశాలలు గురుకులాలు,ఏకలవ్య స్కూల్స్,మరియు స్థానిక హై స్కూల్స్ లలో,గురుకుల కళాశాలలో వారానికి ఒకసారి స్థానికంగా ఉండే పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళతో అవేర్నెస్ క్యాంపులు నిర్వహించాలని,చెడు వ్యసనాల పైన అవేర్నెస్ తీసుకురావాలని, వ్యసనాలకు బానిస అవుతున్న పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని,కొందరి నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో పిల్లలు తప్పుదారి పడుతున్నారని,మత్తు పదార్థాలు సరాఫరా చేస్తున్నా వారి పై ఉక్కుపాదం మోపాలని, పాఠశాలలకు దగ్గరలో ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలని, పాఠశాలలు,కళాశాలలు,హాస్టళ్లులో వారానికి ఒక పూట పోలీసు వారిచే మోటివేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నిర్మల్ జిల్లాలో వరుస ఏసీబీ దాడులు మారని అవినీతి తీరు.

### వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఎడి శ్రీనివాస్ పట్టుబాటు

### నవంబర్ నెలలో మూడు కీలక ఏసీబీ దాడులు

### నిర్మల్ జిల్లాలో అవినీతిపై పెరుగుతున్న ప్రజా ఆగ్రహం

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ప్రజల వాదన.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 04)**

నిర్మల్ జిల్లాలో ఏసీబీ దాడులు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఎడి శ్రీనివాస్ రూ. 7,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. గత నెలలోనూ నిర్మల్ జిల్లా కార్యాలయాల్లో మూడు ఘటనలు వెలుగుచూశాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే అవినీతికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో అవినీతి కార్యకలాపాలపై ఏసీబీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా, బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎడి శ్రీనివాస్ రూ. 7,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటన జిల్లా కేంద్రంలో అవినీతి నివారణ చర్యలపై ప్రశ్నలు వేస్తోంది.గత నెలలో కూడా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మూడు ఘటనలు నమోదయ్యాయి. నవంబర్ 13న, నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ షాకీర్ ఖాన్ రూ. 15,000 లంచం తీసుకుంటూ పట్టుబడగా, ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ జగదీష్, అటెండర్ ప్రశాంత్ లు రూ. 10,000 తీసుకుంటూ దొరికిపోయారు.ఈ సంఘటనలతో సంబంధించి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఏసీబీ వరుస దాడులు నిర్వహిస్తున్నా, అధికారుల తీరు మారడం లేదు. ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి," అని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.







## మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వరల్డ్ ఎయిడ్స్ డే

### మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాప్రజా తీర్పు ప్రతినిధి :-**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి నేతృత్వంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్: మై హెల్త్, మై రైట్" గా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి టీజీఎస్ఏసీఎస్ రాష్ట్ర సంయుక్త డైరెక్టర్ డాక్టర్ పి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రతినిధులు మరియు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రముఖులతో దీప ప్రజ్వలన కార్యక్రమం జరిగింది, హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. సభలో ప్రసంగించిన డాక్టర్ పి. ప్రసాద్ మాట్లాడుతూ..,హెచ్ఐవీ రోగులను ఎప్పుడూ కరుణతో చూడాలని, మానసిక ప్రోత్సాహం అందించాలని చెప్పారు. గత 14 ఏళ్లలో తెలంగాణలో హెచ్ఐవీ ప్రబలత్వం 0.84% (2010) నుండి 0.44% (2024) కు తగ్గడం ముఖ్యమైన విజయమని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలోని 30 ఆర్టీ (ఆంటీ రిట్రోవైరల్ థెరపీ) కేంద్రాలు హెచ్ఐవీ బాధితులకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. అనంతరం డాక్టర్ టి. రఘునాథ్ స్వామి నేతృత్వంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన స్పందనతో నిర్వహించిన పోస్టర్-మేకింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే, ఉత్తమ సేవలందిస్తున్న ఎన్జిఓలకు మరియు వాలంటీర్లకు అవార్డు ఇచ్చారు. డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, వోట్ ఆఫ్ థాంక్స్ తెలుపుతూ ప్రసంగిస్తూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యమని చెప్పారు. ప్రజలు సత్ఫలితాలను పొందేందుకు ఆరోగ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, అలాగే హెచ్ఐవీ పై శాస్త్రీయ అవగాహన కలిగిన, సానుభూతితో కూడిన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభారాణి (ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మల్కాజ్‌గిరి డివిజన్), డాక్టర్ సత్యవతి (ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, కీసర డివిజన్), డాక్టర్ గీతా ప్రసాద్ (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌యూహెచ్ఎమ్ %ఆ% సీఈఏ), డాక్టర్ సరస్వతి (జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి), డాక్టర్ పద్మావతి (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, టిడీ మినీ హబ్‌లు), డాక్టర్ కౌశిక్ (సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్సీడీ), డాక్టర్ విజయ నిర్మల (వైద్య అధికారి), డాక్టర్ వెంకట్ నరేష్ (సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌వీబీడీసీపీ) పాల్గొన్నారు.



# ఫ్లాష్ ఫ్లాష్ ఫ్లాష్ ఫ్లాష్



## కొనసాగుతున్న శ్రీరామ మందిరం ప్రతిష్ట ఉత్సవాలు.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 04)**

ముధోల్ మండలంలో అష్ట గ్రామంలోని శ్రీరామచంద్రుడి మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కొనసాగుతుంది. రెండవ రోజు ధ్వజస్తంభన – హోమ కార్యక్రమం వేద పండితులు మురళి ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భజన భజంత్రీలతో భక్తుల కిటకిటలతో రామ భజనలు రామకీర్తనలు అభిషేక కార్యక్రమంలో జరిగాయి. బుధవారం వేదస్వస్తి, ప్రాతఃకాల పూజ, హోమములు, మహాస్నానం, నేత్రోన్మలనం, ధాన్యాధివాసం, మూలమంత్ర జప, తర్పణ, హోమములు, శయ్యాధివాసం, పుష్పఫలాధి వాసములు, అఘోర, పిండికా, శాంతిక పౌష్టిక, న్యాస హోమములు, తీర్థప్రసాద వితరణం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి, వైస్ చైర్మన్ సుకన్య రమేష్, సురుగుల పోశట్టి, అశోక్, రావుల పోశెట్టి లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, మురళి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సంభాల్‌కు వెళ్ళకుండా రాహుల్‌ను అడ్డుకున్న యుపి పోలీసులు

ఘజియాబాద్ : సంభాల్‌కు వెళ్లేందుకు బయలుదేరిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని బుధవారం ఘజియాబాద్‌లోని ఘూజీపూర్ సరిహద్దుల వద్ద పోలీసులు నిలిపివేశారు. సంభాల్‌లో నిషేధాజ్ఞలు అమల్లో వున్నాయని, అందువల్లే ఆయనను అనుమతించలేదని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. కాగా ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ప్రతిపక్ష నేతగా సంభాల్‌కు వెళ్ళడం నా హక్కు, బాధ్యత కూడా. కానీ వెళ్లకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. "అవసరమైతే ఒంటరిగా వెళ్ళడానికి కూడా సిద్ధమే. కానీ వారు దేనికీ అంగీకరించడం లేదు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకం. బిజెపి ఎందుకు భయపడుతోంది? అక్కడ తన వైఫల్యాలను దాచిపెట్టేందుకు పోలీసులను ఎందుకు ఉపయోగిస్తున్నారు? వాస్తవం, సోదర భావం సందేశాన్ని ఎందుకు అణచివేస్తున్నారు?" అని రాహుల్ ప్రశ్నించారు. పాలక బిజెపి ముందస్తు కుట్రతో సంభాల్ హింసకు పాల్పడిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బుధవారం ఉదయం రాహుల్ గాంధీ, సోదరి ప్రియాంక గాంధీ, ఇతర సీనియర్ కాంగ్రెస్ నేతలు ఘూజీపూర్ సరిహద్దులకు చేరుకున్నారు. అక్కడ భారీ ఎత్తున పోలీసు బలగాలు మోహరించి వున్నాయి. సంభాల్‌లోకి వెళ్ళకుండా బారికేడ్లతో వారిని అడ్డుకున్నారు. సంభాల్‌లో నిషేధాజ్ఞలను ఈ నెల 31వరకు పొడిగించారు. ఢిల్లీ–సంభాల్ మార్గం పొడవునా వివిధ పాయింట్ల వద్ద యుపి పోలీసులు బారికేడ్లు పెట్టారు. ప్రతి చెక్‌పాయింట్ వద్ద వాహనాల తనిఖీ వుంది. దీంతో ఢిల్లీ–మీరట్ ఎక్స్‌ప్రెస్ వేపై చాలాచోట్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. జిల్లాలోకి ప్రవేశించడానికి ముందుగానే కాంగ్రెస్ నేతలను ఆపాలని పొరుగు జిల్లాలను సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్ మంగళవారం కోరారు. సరిహద్దు వద్ద వారిని అడ్డుకోవాలని పోలీసు అధికారులకు లేఖ రాశారు.

## పంజాబ్‌లో కాల్పుల కలకలం

## శిరోమణి అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్ బాదల్‌పై హత్యాయత్నం

## స్వర్ణ దేవాలయం వద్ద ఘటన

చండీగఢ్ : పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) పార్టీ అధ్యక్షులు, ఆ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పులు కలకలం సృష్టించాయి. ఈ ఘటనలో ఆయన తృటిలో తప్పించుకున్నారు. ఆయనకు ఎలాంటి గాయాలూ కాలేదు. అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం వద్ద సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ 'శిక్ష' అనుభవిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇది ఖలిస్థానీ ఉగ్రవాద సంస్థ మాజీ సభ్యుడి చర్యగా తెలుస్తున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. సిక్కు మత పెద్దలు వేసిన శిక్షలో భాగంగా సుఖ్‌బీర్‌సింగ్ స్వర్ణదేవాలయం బయట 'సేవాదార్'గా డ్యూటీ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా, ఆయన చక్రాల కుర్చీపై కూర్చొని మెడలో ఫలక, చేతిలో బల్లెంతో కాపలాదారుడిగా ఉన్నారు. ఆ సమయంలో ఒక వ్యక్తి.. సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు దగ్గరగా వచ్చి ఆయనపై కాల్పులు జరిపే ప్రయత్నం చేశాడు. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించటంతో బాదల్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. దుండగుడు పేల్చిన తూటా ఒకటి దగ్గరలో ఉన్న గోడలోకి దూసుకెళ్లింది. కాల్పులు జరిపిన వ్యక్తిని ఖలిస్థానీ ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బికెఐ)కి చెందిన మాజీ సభ్యుడు నరైన్ సింగ్ చౌరా అని తెలుస్తున్నది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. పోలీసులు నిందితుడిని ఘటనా ప్రదేశం వద్దనే అరెస్టు చేశారు. ఆయన దగ్గర నుంచి ఆయుధాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాదల్ జెడ్ ప్లస్ భద్రతలో ఉన్నారనీ, ఆయనకు పంజాబ్ పోలీసులతో పాటు కేంద్ర బలగాలు రక్షణ కల్పిస్తాయని పంజాబ్ శాంతి భద్రతల విభాగం ప్రత్యేక డిజిపి అర్పిత్ శుక్లా చెప్పారు. ఈ దాడిని పలు రాజకీయ పార్టీలు ఖండించాయి. భద్రతా లోపం కనిపిస్తున్నదనీ, దీనిపై జ్యుడీషియల్ విచారణ జరపాలని ఎస్ఎడి అధికార ప్రతినిధి దల్జీత్ సింగ్ చీమా డిమాండ్ చేశారు.

## 33 జిల్లాల అధ్యక్షుల... 119 యువజన కాంగ్రెస్ అధ్యక్షుల పేర్లను ప్రకటించిన ఏఐసీసీ

## ఎన్నికలలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ పరాజయం

**తిరు నగరి ఆంజనేయస్వామి హుజురాబాద్ ప్రజా తీర్పు ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికలలో తెలంగాణలోని 33 జిల్లాల అధ్యక్షులుగా ఎవరైతే ఎన్నికయ్యారో వారి పేర్లను... అలాగే రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ అధ్యక్షుల పేర్లను ఎఐసిసి ఈరోజు సాయంత్రం ప్రకటించినట్లు టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర స్థాయి ఇంచార్జ్ తిప్పారపు సంపత్ మీడియాకు తెలిపారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికలలో ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు... బలుమూరు వెంకట్ రెండు లక్షల 15 వేల ఓటమి చెందినట్లు సమాచారం. ఏఐసిసి నిబంధనల ప్రకారం ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించడం కోసం దాదాపు రెండు నెలల సమయం ఉండడంతో 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరు ఆన్ లైన్ పద్ధతి ద్వారా ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించినట్లు సంపత్ తెలిపారు. పార్టీ పరంగా చూస్తే ప్రక్రియగా చెప్పుకోవచ్చు అని అన్నారు. ఓటింగ్ తేదీ ముగిసిన తర్వాత స్క్రూటీని తదితర ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఈరోజు అనగా డిసెంబర్ 4వ తేదీ బుధవారం రాత్రి ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలోని ఎన్నికల విభాగం తన ప్రత్యేక వెబ్ సైట్ ద్వారా ఫలితాలను ప్రకటించినట్లు సంపత్ వెల్లడించారు. తక్షణమే విజేతలు బాధ్యతలు స్వీకరించవలసి ఉంటుందని చెప్పారు. ఇతర పార్టీలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యుతంగా జిల్లా అధ్యక్షులను... రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తమ తమ నియోజకవర్గాలలో గల అన్ని గ్రామాలలో గ్రామ యువజన కాంగ్రెస్ కమిటీలను నియమించవలసి ఉంటుందని... హుజురాబాద్ నియోజకవర్గం సంబంధించి తమ నాయకుడు... పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలను నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భర్తీ చేస్తారని సంపత్ తెలిపారు. ఎవరి సిఫార్సులు... పైరవీలు లేకుండా పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ద్వారా పదవులను భర్తీ చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలం పరిధిలోని కనుకుల గిద్దె గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన చల్లూరి రాహుల్ భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు తెలిపారు. ఈ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 28 మంది పోటీ పడగా రాహుల్ భారీ మెజారిటీతో విజయం సాధించిన పట్ల తిప్పారపు సంపత్ హర్షం వ్యక్తం చేశారు. కాగా కొత్త బాధ్యతలు స్వీకరించిన తర్వాత తమ నాయకుడు... నియోజకవర్గ ఇన్చార్జ్ బాబు ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని దాదాపు 150 గ్రామాలలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియమించడం జరుగుతుందని ఈరోజు కొత్తగా ఎన్నికైన చల్లూరి రాహుల్ ప్రకటించారు. ముందుగా నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ తదితర మండల పరిధిలోని యువజన కాంగ్రెస్ నేతలతో దశలవారీగా సమావేశాలు నిర్వహించిన తర్వాతనే గ్రామ కమిటీలను నియమిస్తామని రాహుల్ తెలిపారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని హుజురాబాద్ నియోజకవర్గం బలోపేతం చేయడానికి యువజన కాంగ్రెస్ అహర్నిశలు కృషి చేస్తుందని... వచ్చే ఎన్నికలలో ప్రణవ్ బాబు హుజురాబాద్ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యేవరకు తాము నిద్రాహారాలు లేకుండా పనిచేస్తామని రాహుల్ ప్రకటించారు. తన విజయానికి కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు... నిత్యం వెన్నంటి ఉంటూ నన్ను ముందుకు నడిపిస్తున్న తిప్పారపు సంపత్ కు.. పార్టీ సీనియర్ నేతలకు.. నాయకులకు ఈ సందర్భంగా రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపెల్లి సీఎం సభకు పోటెత్తిన ప్రణవ్ " కాంగ్రెస్ సేన "

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజా తీర్పు ప్రతినిధి హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట హుజురాబాద్ వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ చల్లూర్ వావిలాల తదితర ప్రాంతాల నుండి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు నేతృత్వంలో.కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వేలాదిగా తరలి వెళ్లడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహం ఉరకలు వేసింది. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వారం రోజుల ముందుగానే వెల్లడి కావడంతో ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు... ఆ పార్టీ ప్రస్తుత ప్రజాప్రతినిధులు... మాజీ ప్రజాప్రతినిధులు... కార్యకర్తలతో వరుస సమావేశంలో నిర్వహించి ముఖ్యమంత్రి పాల్గొనే పెద్దపల్లి భారీగా తరలి వెళ్లడం ద్వారా మన నియోజకవర్గ సత్తాను చాటుకోవాలని పదేపదే పిలుపునివ్వడం... ఏ ఒక్కరూ కూడా బాధ్యతను విస్మరించకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించడంతో బుధవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి.. అలాగే అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సీఎం సభకు తరలి వెళ్లడం పట్ల ప్రణవ్ బాబు హర్షం వ్యక్తం చేశారు. సీఎం సభకు పెద్దపల్లి ప్రాంతంలోని కేడర్ కంటే హుజురాబాద్ ప్రాంతం నుండి ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారని ప్రణవ్ మీడియాకు తెలిపారు. పెద్దపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి సభ నూటికి నూరుపాళ్ళు విజయవంతమైందని... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలను దశలవారీగా భర్తీ చేసుకుంటూ ముందుకు పోతున్నదని... ఆర్థిక పరిస్థితులు అధికంగా ఉన్నప్పటికీ ఇప్పటికే వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసి తెలంగాణలోని రైతు సోదరులను ఆర్థికంగా ఆదుకున్నదని... అదే రీతిలో ఆర్థిక పరిస్థితులను తట్టుకుంటూ నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దడం కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రణవ బాబు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ కచ్చితంగా విడుదల చేస్తామని... ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రణవ బాబు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా అమలు చేయడానికి తమ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని... ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రతి గడపకు వెళ్లి గ్రామీణ ప్రజలకు వివరించాలని... కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు ఏదో ఒక రోజు మంచి అవకాశం వస్తుందని ప్రణవ్ బాబు తెలిపారు. కార్యకర్తల కంటే తాను ఎక్కువగా శ్రమించడానికి సిద్ధంగా ఉన్నానని... తాను ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటానని... తనతో పోటీపడి పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా ప్రణవ్ పిలుపునిచ్చారు





## దేవేంద్ర ఫడ్నవిస్‌కే పట్టం


## నేడు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం

## డిప్యూటీ సిఎంలుగా షిండే, అజిత్ పవార్

ముంబయి : మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొద్ది రోజులుగా నెలకొన్న అనిశ్చితికి ఎట్టకేలకు తెర పడింది. తదుపరి ముఖ్యమంత్రిగా బిజెపి సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవిస్ పేరును ఖరారు చేశారు. బుధవారం జరిగిన బిజెపి కోర్ కమిటీ సమావేశంలో బిజెపి శాసనసభా పక్ష నేతగా ఆయన ఎన్నికయ్యారు. ముంబయిలోని అజాద్ మైదానంలో గురువారం ఆయన నూతన ముఖ్యమంత్రిగా పదవీ స్వీకార ప్రమాణం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రమాణోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ, పలువురు ముఖ్యమంత్రులు, బిజెపి నేతలు హాజరుకానున్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి నేతలతో కలిసి గవర్నరును కలిసిన అనంతరం ఫడ్నవీస్ మాట్లాడుతూ తన పేరును షిండే, పవారే ప్రతిపాదించారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నవి కేవలం సాంకేతిక పదాలని, తామంతా ఐక్యంగా పని చేస్తామని తెలిపారు. ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ..రెండేళ్ల క్రిందట తాను ముఖ్యమంత్రి కావడానికి ఫడ్నవీస్ మద్దతిచ్చారని, ఇప్పుడు తాను ఫడ్నవీస్‌ను సిఎం కావడానికి మద్దతిచ్చానని తెలిపారు.

# అమెరికా-చైనా టెక్ వార్

### ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం
### సెమీకండక్టర్ ఇండస్ట్రీలో ఆధిపత్య పోరు
### ట్రంప్ రాకముందే రాజుకున్న మంటలు



వాషింగ్టన్/బీజింగ్ : అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైంది. అయితే ఈసారిది టెక్నాలజీ వార్‌ను సంతరించుకున్నది. చిప్ తయారీపై తీవ్ర ప్రభావం చూపేలా ఇరు దేశాలు పరస్పర ఆంక్షల్ని, నిషేధాల్ని తెచ్చిపెట్టుకున్నాయి మరి. ఈ మేరకు సోమవారం బైడెన్ సర్కారు నిర్ణయాలుంటే.. వాటికి ప్రతిగా మంగళవారం జిన్‌పింగ్ ప్రభుత్వం నిర్ణయాలు వచ్చాయి. నిజానికి గ్లోబల్ సెమీకండక్టర్ ఇండస్ట్రీలో అమెరికా, చైనాలు ఆధిపత్యం కోసం గత కొంతకాలం నుంచి కొట్టుకుంటున్నాయి. దాన్ని తీవ్రతరం చేస్తూ అమెరికా కొన్ని కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. ఇవి 140 చైనా సంస్థల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇందులో ప్రధాన సెమీకండక్టర్ తయారీ సంస్థలైన పయోటెక్, సైక్యారియర్, నౌరా టెక్నాలజీ గ్రూప్‌లున్నాయి. కాగా, అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ (చిప్) తయారీ టెక్నాలజీ చైనాకు అందకూడదనే లక్ష్యంగా ఆయా ఎగుమతులపై అమెరికా ఆంక్షల్ని విధించినట్టు తెలుస్తున్నది. కటింగ్-ఎడ్జ్ అడ్వాన్స్‌మెంట్స్ సాంకేతికతలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దానికి బ్రేకులు వేసేందుకే ఆ టెక్నాలజీలో బలంగా ఉన్న అగ్రరాజ్యం ఈ చర్యలకు దిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**చైనా ప్రతీకార చర్యలు**

అమెరికా తీరుకు చైనా గట్టిగానే స్పందించింది. సెమీకండక్టర్ల తయారీలో కీలక పాత్ర పోషించే విడిభాగాల ఎగుమతులకు బ్రేక్ వేసింది. అమెరికాకు గాలియం, జర్మేనియం, ఆంటిమొని తదితర ప్రధాన హై టెక్నాలజీ సరకు రవాణాకు కళ్లెం వేసింది. జాతీయ భద్రతపై ఆందోళనల దృష్ట్యా మిలిటరీ కోసమైనా, పౌర అవసరాల కోసమైనా జరిగే వీటి ఎగుమతుల్ని నిషేధిస్తున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు వీటి ఎగుమతులపై ఆంక్షలుండగా, ఇప్పుడు పూర్తిగా నిషేధాన్ని తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా గాలియం, జర్మేనియం లభ్యత చాలాచాలా తక్కువగా ఉన్నది. దొరికే ఆ కొద్ది నిల్వలు సైతం చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. కాగా, సెల్‌ఫోన్లు, కార్లు, సోలార్ ప్యానెల్స్, మిలిటరీ టెక్నాలజీల్లో వాడే కంప్యూటర్ చిప్స్ తయారీకి ఈ ముడి పదార్థాలన్నీ కూడా చాలాచాలా కీలకం. ఇంకా చెప్పాలంటే మిలిటరీ అప్లికేషన్ల దగ్గర్నుంచి కృత్రిమ మేధస్సు వరకు ఈ సెమీకండక్టర్లే ప్రధానం. దీంతో అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఒక్కసారిగా చెడిపోయింది. అంతకుముందు అమెరికా.. కొత్త తరం సాంకేతికతతోకూడిన చిప్‌ల తయారీలో వినియోగించే పరికరాలు, అత్యున్నత శ్రేణి మెమరీ చిప్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్ని కఠినతరం చేసింది. గతంలోనూ వీటిపై నిషేధం విధించినా ఆ తర్వాత సడలించింది. మానవ సాయంతో నిమిత్తం లేకుండా స్వయంప్రతిపత్తితో పనిచేయగలిగిన ఆయుధాల తయారీలో ఈ చిప్‌లే కీలకం. వాటి విడిభాగాలు ప్రస్తుతం అమెరికా నుంచే చైనాకు పెద్ద ఎత్తున వెళ్తున్నాయి.

**ట్రంప్ రాకముందే..**

అమెరికా నూతన అధ్యక్షుడిగా మరోసారి డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో గద్దెనెక్కబోతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ ఇప్పుడే ఆ వాతావరణం ఏర్పడటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిజానికి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆ స్థానంలో ముందున్నది ట్రంపే. అప్పుడు ట్రంప్ దూకుడు.. చైనాతో పరస్పర సుంకాలకు దారితీసింది. కానీ బైడెన్ రాకతో పరిస్థితులు కొంత శాంతించాయి. అయినప్పటికీ గత మూడేండ్లలో అమెరికా-చైనా మధ్య ఈ రకమైన పోరు వస్తూపోతూనే ఉన్నది. ఇప్పుడది తీవ్రరూపం దాల్చగా.. ట్రంప్ రాకతో ఇంకెంత తీవ్రతను సంతరించుకుంటుందోనన్న ఆందోళనలు అంతటా వ్యాపిస్తున్నాయిప్పుడు. ఇక ట్రంప్ హయాంలో చైనా నుంచి అమెరికాకు పెద్ద ఎత్తున జరిగే ఎగుమతుల కట్టడే లక్ష్యంగా సుంకాల పెంపు జరిగింది. కానీ ఇప్పుడు చిప్ తయారీలో ఆధిపత్యం కేంద్రంగా నిర్ణయాలుంటున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాది నుంచి సెమీకండక్టర్ ఇండస్ట్రీల్లో అలజడులు ఖాయమనే చెప్పవచ్చు.

**భారత్‌కు లాభమేనా?**

అమెరికా-చైనా మధ్య చోటుచేసుకున్న ఈ ట్రేడ్ అండ్ టెక్ వార్.. భారత్‌కు లాభమేనా? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఇందుకు ట్రంప్ హయాంలో వచ్చిన అవకాశాల్నే గుర్తుచేస్తున్నారు. నాడు చైనాతో అమెరికా వాణిజ్యం పడిపోగా.. భారత్‌సహా మరికొన్ని దేశాలకు పెరిగింది. అమెరికాకు భారత్, వియత్నాం, మెక్సికో నుంచి ఆయా ఉత్పత్తుల ఎగుమతి పుంజుకున్నది. ఇప్పుడు కూడా అమెరికా సాయంతో సెమీకండక్టర్ ఇండస్ట్రీలో భారత్ నిలదొక్కుకోవచ్చన్న అంచనాలున్నాయి. నిజానికి అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను చైనా అడ్డుకుంటున్నది. కానీ ఇదే సమయంలో భారత్‌పట్ల అమెరికా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నది. పైగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, డొనాల్డ్ ట్రంప్‌కు నడుమ మంచి స్నేహభావం ఉండటం కూడా ఇక్కడ కలిసొస్తుందని అంటున్నారు. భారత్ వంటి పెద్ద మార్కెట్‌ను వదులుకోవడం అమెరికాకు నష్టమేనని, కాబట్టి సాంకేతికంగా అగ్రరాజ్యం నుంచి సహకారం ఉంటుందనే ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే అమెరికా తాజా నిర్ణయం జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ తదితర దేశాలనూ కొంత ఇబ్బంది పెడుతున్నది. దీంతో ఆసియా మార్కెట్‌లో అమెరికా-చైనా ట్రేడ్ వార్ గట్టిగానే ప్రకంపనల్ని సృష్టించేలా ఉన్నది

## జహీరాబాద్ నిమ్జ్‌లో ప్యూర్ ఈవీ ప్లాంట్

### రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ

హైదరాబాద్ : రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ప్యూర్ ఈవీ..తెలంగాణలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే సంగారెడ్డి వద్ద ప్లాంట్ ఉండగా, కొత్తగా జహీరాబాద్ నిమ్జ్‌లో రూ.400 కోట్ల పెట్టుబడితో మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగ్రీ తెలిపారు. 40 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయబోతున్న ఈ యూనిట్ వచ్చే రెండేండ్లలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నెలకు 12 వేల నుంచి 15 వేల యూనిట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో కొత్తగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంగారెడ్డి ప్లాంట్‌తో 500 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీకి చెందిన వాహనాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ నూతన ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశీయంగా 70 రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయని, వచ్చే రెండున్నరేండ్లలో మరో 250 డీలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, స్కూటర్, మోటార్‌సైకిళ్లలోనూ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.




## వరుసగా నాలుగో రోజు.. లాభాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్‌ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది.




## యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్..

యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్‌లో ఇంటర్‌నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్‌లైన్‌లోనూ చెల్లింపులు చేయొచ్చన్నమాట. ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్‌లైన్ ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను ఆర్‌బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ (%ూఖీూ%) అవసరం లేనంత వరకు ఆఫ్‌లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్‌లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నది.



## కొనసాగుతున్న రుపీ పతనం

ముంబై : దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుపీ-డాలర్ రేటు 64.65-84.76 స్థాయిలో కదలాడింది. యూపీఐ లైట్‌కు సంబంధించి ఆర్థిక లావాదేవీలు జరిపేవారికి రిజర్వుబ్యాంక్ శుభవార్తను అందించింది. యూపీఐ లైట్ వ్యాలెట్ పరిమితిని రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.500 నుంచి రూ.1,000కి సవరించింది. ఎలాంటి పిన్ నంబర్ లేకుండానే ఆఫ్‌లైన్‌లో మొబైల్ ద్వారా లావాదేవీలు జరిపేందుకుగాను ఆర్బీఐ గతంలోనే లైట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవల కోసం యూపీఐ లైట్ వ్యాలెట్‌ను నగదు ఉంచాల్సి ఉంటుంది.




## జీఎస్టీలో 35 శాతం శ్లాబ్!

### త్వరలో పరిచయం చేసే దిశగా మోదీ సర్కారు అడుగులు

### సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై విధించే అవకాశం

న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) శ్లాబుల్లో కొత్తగా మరొకటి రాబోతున్నదా? ఇప్పుడున్న 5, 12, 18, 28 శాతం శ్లాబులకుతోడు ప్రత్యేకంగా గరిష్ఠ శ్రేణిలో మరో శ్లాబు ఉండబోతున్నదా? అంటే.. అవుననే సమాధానాలే కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందం.. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, వివిధ రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై 35 శాతం పన్ను వేయాలని ప్రతిపాదించింది మరి. ప్రస్తుతం ఇవన్నీ 28 శాతంలోనే ఉన్నాయి. ఇక సెస్సుతో కలిపితే పన్ను పోటు 57 శాతానికి చేరుతుండటం గమనార్హం. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందం ప్రతిపాదిత జీఎస్టీ రేట్ల సర్దుబాట్లపై తాజాగా సమావేశమైంది. ఈ క్రమంలోనే ఆరోగ్యానికి హానికరమైన, సమాజాన్ని పెడదోవ పట్టించేవాటిపై (సిన్ గూడ్స్) పన్నులను పెంచాలన్న నిర్ణయానికి సభ్యులు వచ్చారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో ఈ నెల 21న జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మంత్రుల బృందం చేసిన ఈ సిఫార్సులు చర్చకు రానున్నాయి. ఆపై తుది నిర్ణయం తీసుకునే వీలున్నది. అయితే పన్ను వసూళ్లను పెంచడంలో భాగంగానే ఆయా వస్తూత్పత్తులపై ఈ ట్యాక్స్ రేట్ల సర్దుబాట్లు అని సమాచారం. దీంతో ఖజానాను నింపుకోవడానికి భవిష్యత్తులో మరిన్ని వస్తూత్పత్తులను ఈ హై రేంజ్ కేటగిరీలోకే మోదీ సర్కారు తెస్తుందా? అన్న అనుమానాలూ తలెత్తుతున్నాయి.

**పన్ను రేట్ల సర్దుబాట్లు**

దుస్తులు, మరికొన్నింటిపైనున్న జీఎస్టీ మార్పులపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలోనే విలువనుబట్టి రూ.1,500దాకా 5 శాతం, రూ.1,500-10,000 మధ్య 18 శాతం, రూ.10,000పైన 28 శాతం పన్నులు వేయాలని మంత్రుల బృందం నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తున్నది. మొత్తం 148 వస్తూత్పత్తులు, సేవలపై ప్రస్తుతం పడుతున్న పన్ను రేట్లను సవరించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. ఇప్పుడు అత్యధిక వస్తూత్పత్తులు, సేవలు 18 శాతం శ్లాబులోనే ఉన్న సంగతి విదితమే.

**ఇదీ విధానం..**

జీఎస్టీ విధానంలో నిత్యావసరాలకు పన్ను మినహాయింపు (0 శాతం) లేదా కనిష్ఠ శ్లాబు 5 శాతం పన్ను పడుతున్నది. అయితే లగ్జరీ, ఆరోగ్యానికి హాని కలిగించే, సమాజంపై చెడు ప్రభావం చూపే వాటిపై గరిష్ఠంగా 28 శాతం పన్ను ఉన్నది. వీటిలో ఖరీదైన కార్లు, మోటర్‌సైకిళ్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి కన్స్యూమర్ డ్యూరబుల్స్, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, కొన్ని రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్, క్యాసినోలు, లాటరీ తదితర ఆన్‌లైన్ గేమ్స్ ఉన్నాయి. ఈ 28 శాతం పన్నుకుతోడు అదనంగా 22 శాతం సెస్సు కూడా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా ముడి వజ్రాలు, రత్నాలపై పావు శాతం, బంగారంపై 3 శాతం జీఎస్టీ ఉన్నది. 2017 జూలై 1న జీఎస్టీని దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. వివిధ కేంద్ర, రాష్ట్ర పన్నులను కలిపి ఒకే దేశం, ఒకే పన్ను లక్ష్యంతో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసింది. ఇందుకుగాను ఆదాయాన్ని నష్టపోతున్న రాష్ట్రాలకు పన్ను వసూళ్లలో వాటాలనూ ఇస్తున్నది.



# భారత్ హ్యాట్రిక్




## ఫైనల్లో పాకిస్థాన్‌పై 5-3తో విజయం
### అరైజీత్‌సింగ్ నాలుగు గోల్స్‌తో విజృంభణ
### జూనియర్ ఆసియా కప్ హాకీ

మస్కట్: ప్రతిష్ఠాత్మక జూనియర్ ఆసియాకప్‌లో యువ భారత్ దుమ్మురేపింది. కుర్రాళ్లు కొదమసింహాల్లా కదంతొక్కారు. డిఫెండింగ్ చాంపియన్ హోదాకు న్యాయం చేస్తూ బుధవారం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో భారత్‌త 5-3తో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై విజయదుందుభి మోగించింది. వరుసగా మూడోసారి టైటిల్‌ను ఒడిసిపట్టుకుని హ్యాట్రిక్‌ను ఖాతాలో వేసుకుంది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన తుది పోరులో యువ భారత్ తరఫున అరైజీత్‌సింగ్ హుండల్ ఏకంగా నాలుగు గోల్స్(4ని, 18ని, 47ని, 54ని) చేయగా, దిల్‌రాజ్‌సింగ్(19ని) మరో గోల్ నమోదు చేశాడు. సుఫియాన్ ఖాన్(30ని, 39ని), హన్నన్ షాహిద్(3ని) పాకిస్థాన్‌కు గోల్స్ అందించారు. మూడో స్థానం కోసం వర్గీకరణ పోరులో జపాన్ 2-1తో మలేషియాపై విజయం సాధించింది. భారత్, పాక్ ఫైనల్ పోరు రసవత్తరంగా సాగింది. ఇరు జట్లు తొలి క్వార్టర్‌లో బంతిపై పట్టు సాధించేందుకు బాగా ప్రయత్నించాయి. అయితే మ్యాచ్ 3వ నిమిషంలో హన్నన్ గోల్‌తో పాక్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. నిమిషం వ్యవధిలోనే దక్కిన మొదటి పెనాల్టీ కార్నర్‌ను అరైజీత్ గోల్ చేయడంతో స్కోరు 1-1తో సమమైంది. ఇదే దూకుడు రెండో క్వార్టర్‌లో కొనసాగించిన భారత్‌కు 18వ నిమిషంలో అరైజీత్ గోల్‌తో పాటు దిల్‌రాజ్ గోల్‌తో ఆధిక్యం 3-1కి చేరింది. మూడో క్వార్టర్‌లో పుంజుకున్న పాక్ 30వ నిమిషంలో సుఫియాన్ గోల్‌తో పోటీలోకి వచ్చింది. 47వ నిమిషంలో అరైజీత్ ఫీల్డ్ గోల్‌తో మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించింది. మ్యాచ్ మరో 10 నిమిషాల్లో ముగుస్తుందనగా దక్కిన పెనాల్టీ కార్నర్లను భారత్ గోల్స్‌గా మలువడంతో పాక్‌పై విజయం ఖరారైంది.



## వైభవ్ సూర్యవంశీ 76 నాటౌట్.. 10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

ఆసియాకప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా-19 జట్టు 10 వికెట్ల తేడాతో యూఏఈ జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు.. 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ.. హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు.. సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76, ఆయుష్ మాత్రే 67 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.

## ఎక్కడైనా ఓకే
## బ్యాటింగ్ ఆర్డర్‌పై రాహుల్ స్పష్టత



ఆస్ట్రేలియాతో అడిలైడ్ టెస్టు కోసం భారత్ అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నది. పెర్త్ టెస్టు విజయంతో మంచి ఊపుమీదున్న టీమ్ఇండియా గులాబీ బంతితో శుక్రవారం నుంచి మొదలయ్యే డే అండ్ నైట్ టెస్టు కోసం చెమటోడుస్తున్నది. గులాబీ బంతితో నెట్స్‌లో గంటల కొద్ది ప్రాక్టీస్ చేస్తూ కంగారూల గట్టి కౌంటర్ ఇచ్చేందుకు పావులు కదుపుతున్నది. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్‌శర్మ రాకతో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలి టెస్టులో అదరగొట్టిన యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌ను కొనసాగిస్తారా లేక రోహిత్‌ను ఓపెనింగ్‌కు పంపిస్తారా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ 'జట్టులో ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. తుది జట్టులో చోటు కాపాడుకోవడమే నా లక్ష్యం. టీమ్ మేనేజ్‌మెంట్ ఏ స్థానంలో పంపినా ఆడుతాను. ఇప్పటికే టాపార్డర్, మిడిలార్డర్‌లో ఆడటం ద్వారా అనుభవం సంపాదించాను. గతంలో ఎలా ఆడాలనే దానిపై ఒకింత ఇబ్బంది పడ్డాను. కానీ వన్డేల్లో, టెస్టుల్లో వేర్వేరు స్థానాల్లో బరిలోకి దిగడం ద్వారా రాటుదేలాను' అని అన్నాడు.

## దిగజారిన జైస్వాల్, విరాట్ కోహ్లీ ర్యాంకులు.. నెంబర్ వన్ బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..!



ఐసీసీ టెస్ట్ ర్యాంకులను బుధవారం ప్రకటించింది. ఆస్ట్రేలియాపై సెంచరీలు చేసిన యశస్వీ జైస్వాల్‌తో పాటు విరాట్ కోహ్లీ ర్యాంకులు దిగజారాయి. జైస్వాల్ ర్యాంక్ నాల్గో స్థానానికి చేరగా.. విరాట్ కోహ్లీ ర్యాంక్ 14వ స్థానానికి పడిపోయింది. ఇక మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 1-0 తేడాతో ఆధిక్యంలో ఉన్నది. పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. పెర్త్ టెస్ట్‌లో యశస్వీ జైస్వాల్ సెంచరీతో కదం తొక్కాడు. 22 ఏళ్ల బ్యాట్స్‌మెన్ రెండో ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 161 పరుగులు చేశాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో జైస్వాల్ 825 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం సెకండ్ ప్లేస్‌కి హ్యారీ బ్రూక్ చేరుకున్నాడు. ఇక విరాట్ కోహ్లీ పెర్త్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 689 రేటింగ్ పాయింట్లతో 14వ స్థానానికి చేరుకున్నాడు. పెర్త్ టెస్టులో రిషబ్ పంత్ బ్యాట్ రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే చేశాడు. అయితే, ర్యాంకింగ్‌లో ఎలాంటి ప్రభావం కనిపించలేదు. ప్రస్తుతం 736 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం టాప్-10లో కేవలం కేవలం పంత్, జైస్వాల్ మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం టెస్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ 895 పాయింట్లతో ఉన్నాడు.

## టైటాన్స్‌కు ఏడో ఓటమి



ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ మళ్లీ తడబడింది. పుణె అంచెలో భాగంగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో టైటాన్స్ 33-36 తేడాతో యూపీ యోధాస్ చేతిలో ఓడింది. లీగ్‌లో ఇది వరుసగా రెండో ఓటమి కాగా, మొత్తంగా ఏడోది. మ్యాచ్ విషయానికొస్తే..తొలి అర్ధభాగంలో టైటాన్ ఆధిక్యం కనబరిచినా..కీలకమైన ద్వితీయార్ధంలో వరుస తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. టైటాన్స్ తరఫున కెప్టెన్ విజయ్ మాలిక్(11) మరోమారు టాప్‌స్కోరర్‌గా నిలువగా, మంజిత్(7), అశిష్ నార్వల్ నాలుగేసి పాయింట్లతో రాణించినా లాభం లేకపోయింది. యోధాస్ జట్టులో గగన్ నౌదా(15) సత్తాచాటాడు.



## పుష్ప 2 క్లైమాక్స్‌లో స్పెషల్ సర్‌ప్రైజ్

దేశవ్యాప్తంగా పుష్పరాజ్ మేనియా పీక్స్‌కు చేరింది. ఆల్రెడీ సెన్సార్ టాక్ కూడా బయటకు వచ్చేయటంతో ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఈ జోష్‌ను డబుల్ చేసే న్యూస్ ఒకటి ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. ఏంటా న్యూస్ అనుకుంటున్నారా...? అయితే వాచ్ దిస్ స్టోరి. కొద్ది రోజుల క్రితం పుష్ప 3కి సంబంధించిన డిస్కషన్ గట్టిగా జరిగింది. త్రీక్వెల్ కచ్చితంగా ఉంటుందన్న న్యూస్ తెగ వైరల్ అయ్యింది. చిత్రయూనిట్ నుంచి కూడా త్రీక్వెల్‌కు సంబంధించిన ఆలోచనలు జరుగుతున్నాయన్న హింట్స్ వచ్చాయి. దీంతో ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఫీల్ అయ్యారు. పుష్ప 2 ప్రమోషన్స్‌తో అభిమానుల ఆశల మీద నీళ్లు చల్లేశారు అల్లు అర్జున్. పుష్ప 3 ఉంటుందా అంటూ యాంకర్ అడిగిన ప్రశ్నకు అమ్మో మళ్లీనా నా వల్ల కాదనేశారు బన్నీ. ఈ కామెంట్ తరువాత పుష్ప 3 ఉండదన్న కంక్లూజన్‌కు వచ్చేశారు ఆడియన్స్. కానీ సెన్సార్ అప్‌డేట్‌తో మరోసారి పుష్ప 3కి సంబంధించిన డిస్కషన్ మొదలైంది. సినిమా క్లైమాక్స్‌లో పార్ట్ 3కి సంబంధించిన లీడ్ ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. అంతే కాదు ఆ లీడ్ ఆడియన్స్‌ను ఓ రేంజ్‌లో ఎగ్జైట్ చేస్తుందన్నది ఇన్‌సైడ్ టాక్. పుష్ప 3కి సంబంధించిన న్యూస్ మళ్లీ ట్రెండ్ అవుతుండటంతో అల్లు ఆర్మీలో జోష్ కనిపిస్తోంది. ఆల్రెడీ పుష్ప2 మీద హైప్ నేషనల్ లెవల్‌లో పీక్స్‌లో ఉంది. ఇప్పుడు ఆ హీట్‌కు పుష్ప 3 అప్‌డేట్ కూడా యాడ్ అవ్వటంతో వైల్డ్ ఫైర్‌లా స్ప్రెడ్ అవుతోంది పుష్పరాజ్ మేనియా.



## యువ దర్శకుడికి గ్రీన్ సిగ్నల్

'హుషారు' సినిమాతో యువతరాన్ని ఆకట్టున్న యువ దర్శకుడు హర్ష ఇటీవల నాగార్జునకి ఓ కథ వినిపించారట. ఆయన కథ నచ్చడంతో, సినిమా చేసేందుకు నాగ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. జనవరిలో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. హర్ష దర్శకత్వం వహించిన 'ఓం భీం బుష్' సినిమా ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే.

## పెళ్లి డేట్ ఫిక్స్.. వైరల్ అవుతున్న కీర్తి సురేష్ పెళ్లి కార్డు..



అందాల భామ కీర్తి సురేష్ పెళ్లికూతురు కాబోతుంది. ఈ ముద్దుగుమ్మ పెళ్లి కోసం ఆమె అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కీర్తిసురేష్ ఆంథోనీ అట్టి ను వివాహం చేసుకోనుంది. కీర్తిసురేష్, అతను చాలా కాలంగా ఫ్రెండ్స్. ఆతర్వాత ప్రేమలో పడి.. ఇప్పుడు పెళ్లిపీటలు ఎక్కనున్న. తాజాగా వీరి పెళ్లి తేదీ ఫిక్స్ అయ్యింది. డిసెంబర్ 12న గోవాలో వీరి వివాహ వేడుకలు జరగనున్నాయి. ఈ పెళ్లివేడుకకు కొద్దిమంది అతిథులు, సన్నిహిత కుటుంబం, స్నేహితులు మాత్రమే హాజరుకానున్నారని తెలుస్తుంది. కీర్తి పెళ్లికి సంబంధించిన వివాహ ఆహ్వాన పత్రం బయటకు వచ్చింది. వివాహం వ్యక్తిగత వేడుకగా జరుగుతుందని, అందరి ప్రార్థనలు, ఆశీస్సులు ఉండాలని పత్రికలో పేర్కొన్నారు. ఇంజనీర్ అయిన ఆంథోనీ ఇప్పుడు పూర్తి స్థాయి వ్యాపారవేత్త అయ్యాడు. ఇదిలా ఉంటే 12వ తేదీ ఉదయం హిందూ సంప్రదాయ ఆచారాల ప్రకారం వివాహం జరుగుతుందని తెలుస్తోంది.

## రాపో 22 టీంలోకి నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్



మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్ట్ చేస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాపో 22 .టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటిస్తుండగా.. తెరకెక్కుతున్న మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇటీవలే పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా రామ్ ఈ సినిమా కోసం కొత్త కొత్త టెక్నీషియన్స్‌ను తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడని తెలిసిందే. ఇప్పటికే న్యూ సౌండ్ ఆఫ్ తెలుగు సినిమాకు స్వాగతం అంటూ కోలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ల ద్వయం వివేక్-మెర్విన్ టాలీవుడ్‌కు పరిచయం చేశాడు. మరోవైపు మేరిక్రిస్మస్, మలైకొట్టై వాలిబన్‌తోపాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఎన్నో సక్సెస్ ఫుల్ చిత్రాలకు పనిచేసిన సినిమాటోగ్రఫర్ మధు నీలకందన్ ఈ మూవీకి పనిచేయబోతున్నట్టు తెలియజేశాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020